Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

300107 Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 18-5-1944 No. 41

హిట్లరు లైను ప్రాంతానికి జర్మనుసేనల ఉపసంహరణ

కాసినో నగరమునకు ఉపద్రవం

లండను, మే 16:— మార్షలు కెస్సర్లింగు సేనలు ఆసోనియా, స్నిగ్నోసాన్‌గియార్గియో, కాజిలునువో నగరములను ఖాళీచేసి వెనుకవైపునయున్న సురక్షిత ప్రదేశముల కుపసంహరింప బడినదని ఇటలీలోని జర్మని న్యూస్ ఏజెన్సీ యుద్ధవిలేఖరి కారలు ప్రాగ్నరుగారు ఒకవార్త పంపిరి.

కాసినో-పిగ్నటారో రోడుమార్గము ఛేదింపబడినదనియు మిత్రసేనలు ఇంకను ఒకమైలుదూరము ముందుకు నడచిన కాసినోకు పోవు మార్గమును శత్రువు లుపయోగించుటకు వీలులేక, కాసినో ఖాళీ యింపబడుననియు రూటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

సముద్రమునుండి లిరిలోయ వరకు దాదాపు 10 మైళ్లు ముఖమున జర్మను సేనలు తిరోగమన సాగించినవని ఈవార్త వల్ల విదితమగుచున్నది. ఈ వార్తలో నుదహరింపబడిన సురక్షిత ప్రదేశములు హిట్లరు రక్షణ శ్రేణులకు ముందు భాగమునున్న రక్షిత ప్రదేశములని చెప్పవచ్చును. ఆ నగరములకు వెనుకవైపున దాదాపు 6 మైళ్ల దూరమున హిట్లరు రక్షణ శ్రేణి యున్నది.

యుద్ధస్థితి

అయిదవసేనయందలి ఫ్రాన్సు సైనికులు గస్టవు రక్షణ శ్రేణి దక్షిణ భాగమును విచ్ఛిన్న మొనర్చి ఆసాంటిలోయలో 6 మైళ్లు దూరం ముందుకు నడచినవి. అడొల్ఫు హిట్లరు రక్షణ శ్రేణిలో ఒక ముఖ్య కేంద్రముగనున్న ఎస్పెరియను రెండుమైళ్లదూరములోనున్న మాంటిపామెర ప్రాంతానికి మైచెచిసేనలు చేరినట్లు వార్తవచ్చినది. ఆసోనియా మీదుగ ఉత్తరమునుండి దక్షిణమునకుపోవు లోతునకు ఈవల జర్మనుల ప్రతిఘటన అంతమొందిన దనియే చెప్పవచ్చును.

రాపిడోనదికి పెక్కుచోట్ల బ్రిడ్జిలను నిర్మించుకొనుచు 8 వ సేనయందలి సైనికులు పురోగమనం సాగిస్తూ పెక్కుస్థలములను స్వాధీనపరచుకొనిరి. ఈ ప్రాంతంలో జర్మనుల ప్రతిఘటన కూడ క్రమ క్రమంగ తగ్గిపోవుచున్నది.

సాన్ ఆంజెలోకు పశ్చిమంగ 2½ మైళ్ల దూరంలో కాసినో మింటర్నో రోడుమీదవున్న పిన్నటూమా నగర పరిసరములను భారతసేనలు చేరినవని వార్త వచ్చినది. ఆ రోడును పెక్కుచోట్ల 8 వ సేన-5 వ సేన విచ్ఛిన్న మొనర్చియున్నవి.

కాసినో నగరంలో యుద్ధం జరుగనున్నదు నగరానికి ఈశాన్యంగ గాలిసుమ్మటాలనుండి దింపబడుచున్న శత్రుసైనికులకు, మిత్రసైనికులకు తీవ్రమగు సంఘర్షణలు జరుగుచున్నవి.

కాసినోకు ఉపద్రవం

కాసినో మింటర్నోరోడుపై కూడ పోరాటం తీవ్రంగావున్నది. ఈ రోడులో

(2-వ పేజీ చూడుడు)

'ఎమెరీ పోతాడు'

పామిదత్ ప్రకటన

లండను, మే 16:

ఎమెరీకి ప్రత్యర్థిగా నిల్వబోయే పామిదత్ ఎమెరీ ఎన్నికలలో ఓడిపోతాడని రాయిటరువిలేఖరితో అన్నాడు: లేబరు పార్టీ, తదితర పురోగాములగు కక్షులు, కో-ఆపరేటివ్ (సహకారోద్యమం) శాఖవారు నలుగురు కలిసి కృషిచేస్తే, నిస్సందేహంగా ఎమెరీకి ఓటమి తప్పదని ఆయన ప్రకటించాడు. 'ఎమెరీ సోవలెను' అనేదే రెండుసంవత్సరాలుగా బ్రిటిషుకమ్యూనిస్టు పార్టీప్రచారనినాదం బర్మింగుహాం స్పార్క్‌బ్రూక్ నియోజకవర్గంలోని పురోగాములను కక్షులన్నీ కమ్యూనిస్టుపార్టీతో కలిసి తన్ను అభ్యర్థిగా ఎన్నుకొన్నవని పామిదత్ తెలియజేశాడు. యుద్ధసమయంలోనే భారతజాతీయ ప్రభుత్వస్థాపన, భారత స్వాతంత్ర్యస్థిరీకరణం జరగవలెననీ, బ్రిటన్‌లో కొద్దిమంది సత్తవ్యాపారుల బారినుండి దేశాన్ని కాపాడవలెననీ ఎన్నికలలో ఆందోళన జరుగుతుందనీ ఆయన ప్రకటించాడు.

ఈ నియోజకవర్గం అసలు కన్సర్వేటివులకు పెట్టనికోట. మునుపు 9,000 వోట్ల మెజారిటీతో ఎమెరీ ఇక్కడనుంచే పార్లమెంటుకు సభ్యుడుగా వస్తున్నాడు.

పూనాలో లారీ ప్రమాదం

పూనా, మే 17:

అన్నలాక్రి పూనాలో గణేశఖండ్ రోడులో కూలీలను ఎక్కించుకొని వెళ్లుచుండిన ఒక లారీ ప్రమాదవశమున తలక్రిందులగుటవల్ల 5 గురు చనిపోవుటయు 28 మందికి గాయాలు కలుగుటయు సంభవించెను.

తీవ్రగాయాలు పొందిన 15 గురు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. తతిమ 18 మందికి ప్రథమ చికిత్స నొసగి పంపివేశారు. అ. ప్రె.

స్టిల్వెల్ సేనల విజృంభణ

చుంకింగ్, మే 16:

మోగాంగ్ లోయలో కామావైపుకు ద్విముఖంగా స్టిల్వెల్ సేనలు విజృంభించుచున్నవి.

గాంధీజీ గూర్చి హాలిఫాక్స్ ప్రసంగం

భారతీయులు ఏకమైతే బ్రిటన్ ఇండియానుండి పోవడానికి తయారే!



గాంధీజీకి మంచి విశ్రాంతి గలదు

రక్తపుపోటులో అభివృద్ధి

బొంబాయి, మే 17:

"గాంధీజీ మంచివిశ్రాంతి పొందుతున్నాడు. ఆయన రక్తపుపోటు మునుపు మలేరియా రాకపూర్వం వుండినస్థితిలోకి వచ్చే చిహ్నములు కనుపిస్తున్నవి." అని మహాత్మాగాంధీ ఆరోగ్యాన్ని గూర్చి డాక్టర్ గిల్డర్, సుశీల నాయర్ గార్లు ఒక బులెటిన్ ప్రకటించారు.

హరీంద్రుని గానంతో మహాత్ముని రంజన

బొంబాయి, మే 16:

శ్రీ హరీంద్రనాథ ఛట్టోపాధ్యాయ, శ్రీమతి మధురఖరే గారలు నేడు ఒక గంటసేపు భక్తిగీతములు పాడి, మహాత్ముని రంజింప జేశారు.

గాంధీజీ దర్శనార్థం మహారాణి భక్తి దేవి (నేపాల్) వచ్చివున్నది.

డెన్వర్ (కొలొరాడో) మే 16:

'గాంధి జీవించి వున్నంతకాలం, ఇండియాలో కోటానుకోట్ల ప్రజ ఆదరాభిమానపుగవుని, స్వార్థరహితుని పూజిస్తూనే వుంటుంది' అని లార్డు హాలిఫాక్స్ నేడు పత్రికా ప్రతినిధుల సభలో ఇండియాను గురించి ప్రసంగిస్తూ ప్రకటించాడు. ఇండియానుండి బ్రిటనుకు రాగిదమ్మిడీ కప్పం ముట్టగ; పైగా ఇండియా ప్రభుత్వం విధించిన సుంకముల మూలాన లాంకషైర్ వస్త్ర వ్యాపారం దెబ్బతిన్నదనీ, ఇండియాలో బ్రిటిష్ పరిపాలనకై ఆంగ్లేయు డెవడూ సిద్ధపడ నగత్యం లేదనీ ఆయన అన్నాడు. ఇండియాను బ్రిటను ఏకం చేసింది, అందు మూలాన్నే చివరకు ఆదేశం స్వతంత్రం కాగలదు కూడానని ఆయన చెప్పాడు.

భారతదేశ రాజకీయ పరిస్థితిని గురించి లార్డు హాలిఫాక్స్ ఈవిధంగా ప్రకటించాడు: అధికారం అప్పగించడానికి బ్రిటనకు ఇష్టంలేక కాదు, "భారతీయులలోనే హిందువులకు, ముస్లిములకు, సంస్థానాధిపతులకు, ఇతర కక్షులవారికీ కాకుండా వచ్చినందువల్ల భారతసంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధికి ఆటంకం ఏర్పడింది. అనారోగ్య కారణంవల్ల కారాగారవిముక్తుడైన గాంధిజీవల్ల ఇక ఇండియా భవిష్యత్తుకై ప్రత్యేకం అయ్యేదేమీ లేదు. నేను గాంధిజీని ఎన్నోసార్లు కలుసుకొన్నాను. స్వాతంత్ర్య మార్గంలోని ఆటంకాలను తొలగించే నిమిత్తం ఇతరపక్షనాయకులతో సమాధాన మార్గాన్ని దేశిని ఒక దఫా కూడా ఆయన సూచించలేదు.

"1942 లో భారతీయ పక్షములు ఏకమైతే, సంపూర్ణ స్వాతంత్ర్యం గల రాజ్యాంగాన్ని ఇండియా పొందడానికి బ్రిటన్ అడ్డుగాదని సర్ స్ట్రాఫర్డ్ క్రిప్స్ సూచించాడు. భారతీయ పక్షములన్నీ ఏకం గాకుండానే స్వరాజ్యప్రదానం జరిగితే, ఇండియాలో అల్లకల్లోలం తప్పదు. 1935 ఇండియా చట్టంప్రకారం అమెరికాలోని 48 రాష్ట్రాలకు కల 11 రాష్ట్రాలకు వలె స్వపరిపాలనను అనభిగించే అధికారం కలిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, తదితర అంశములన్నింటిలో ఈ రాష్ట్రీయ ప్రభుత్వాలు అధికారంచలాయించగలవు."

అమెరికా : బ్రిటన్

అమెరికా, బ్రిటనుల అధికారాలను కలిపి చలాయిస్తేనో? అని ఒక అమెరికను విలేఖరి చేసిన సూచనకు ప్రత్యుత్తరంగా అమెరికాపట్ల బ్రిటను అభిప్రాయాన్ని లార్డు హాలిఫాక్సు ఈవిధంగా వర్ణించాడు: "మాతో కలిసి ప్రపంచాన్ని పరిపాలించవలెనని బ్రిటిష్‌ప్రజ అభీష్టంకాదు. ఉభయ రాజ్య ప్రజాభిప్రాయాలు నిర్ణయించిన మార్గాన అమెరికా బ్రిటనుల భావి సంబంధాలు ఏర్పడివుంటవి. ప్రపంచంలో శాంతి రక్షణ, ఆర్థిక వ్యవహారం, నౌకాయానం, వీటన్నింటిలో మిత్రమండలి పక్షాన పెద్ద భాగస్వాములుగా అమెరికా, బ్రిటన్, చైనా, రష్యా దేశము లుంటవి."

గాంధీజీకి బంగారు తక్లీ

బొంబాయి, మే 16: క్రిందటి శనివారం 'గాంధిగ్రామ్' కు వచ్చిన ఒక మార్వారీ స్త్రీ గాంధిజీకి ఒక బంగారు తక్లీని ఇచ్చెనని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ప్రకటించింది.

కొహిమా: మిత్రసేనవిజయం

కలడాన్‌లో శత్రుదాడి ప్రతిఘటన

కొహిమారంగం, మే 16: అంతులేని నష్టపాతానికి కారణమైన కొహిమాకొండ పూర్తిగా మిత్రసేనల వశమవటం, ఇంఫాల్ రంగంలో విశేషాలు లేకపోవటం, కలడాన్‌రంగంలో మరో శత్రు తిరుగుదాడిని తిరుగగొట్టటం, మోగాంగ్‌రంగంలో వరాంగ్‌వద్ద చైనా సేనల పోరాటం, బిషణ్‌పూరు రంగంలో పోట్సంబం గ్రామం చాలా భాగం మిత్ర అధీనమవటం - ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

అ. ప్రె యుద్ధవిలేఖరి మంకేకర్ ఇల్లా వ్రాస్తున్నాడు- ఆఖరు శత్రుస్థావరంవంచి ఆఖరు శత్రువుకూడా నాశనం చేసేశాం. భారత బర్మాసరిహద్దులో జరిగిన యుద్ధాల్లో బ్రహ్మాండమైన యుద్ధం ముగిసింది. డెల్యూటేకమినకు బంగాళాప్రాంతం, వేసవికొండ, కుకీకొండ, జెయిలుకొండ, జపిటికొండ, ఎఫ్ ఎస్ డికొండ, డి ఐ ఎస్ కొండ అన్నీ మన చేతుల్లోకివచ్చినవి. 40 రోజులుగ ఇక్కడ సంకుల సమరం జరిగింది. తనస్థానాల్ని వీడరాదని శత్రువు పట్టుదలతో వుండినాడు. వాణ్ణి ఎల్లాయినా తరిమెయ్యాలని మనం పట్టుబట్టాం. మూడువేలమంది శత్రువులు నష్టమయ్యారు. మన నష్టాలుగూడా ఏమంత తీసిపోలేదు. ఎంతోమంది అధికార్లుగూడా బలి అయ్యారు. అంగుళం అంగుళానికి పోరవలసివచ్చింది. పదాతిదళం, టాంకుదళం, ఫిరంగిదళం, విమానదళం అన్నీ సమన్వయమై పనిచేసినయి. ముఖ్యంగా టాంకుదళం చాలా గట్టిగా పనిచేసింది. బ్రిటిషు సైనికదళాలు రెండు చాలా ప్రశంసనీయంగా పోరినవి.

2వ పేజీ చూడుడు

చైనా నిజస్థితి

యుద్ధసామగ్రి అవసరం

లండను, మే 15:

అత్యావసరంగా సహాయం కావలెనని చాంగ్-కై-షేక్ మిత్రమండలిని అర్థించినాడన్న వార్త నమ్మకపడలేదు. అసలేకాక ఉపాధ్యక్షుడను వాలెస్ చైనా ప్రయాణాన్ని పట్టి కూడా చీనాస్థితి క్షీణించిందని ఊహించరాదు. చీనా కృషసాయాన్ని పరిశీలించడానికీ, చీనా నాయకులతో సంప్రదించడానికీ, రెండు నెలల నాడు వాలెస్ ప్రయాణం నిర్ధారణ అయింది.

చైనా సైన్యాలు ఏడేండుగా పోరాడిన అనంతరం అన్నిరకములైన ఆయుధములు యుద్ధసామగ్రి వాటికి అవసరమై వున్నదని లండన్‌లోని చైనావర్గాలద్వారా తెలుస్తున్నది.

హిట్లరుకు అంటెనెస్కు హెచ్చరిక

సైన్య సహాయ్యం యివ్వకపోతే రుమేనియా విడిసంధి కోరును

న్యూయార్కు, మే 16:

జర్మనుసైన్య సహాయ్యం వెంటనే అందకపోతే విడిసంధి చేసుకోటానికి స్వాతంత్ర్యం ఉన్నట్లు రుమేనియా ఎంచగలదని రుమేనియా ప్రధాని జనరలు అంటెనెస్కు హిట్లరును హెచ్చరించెనని ఇస్తాన్బులు నుండి ఆసోసియేటెడు ప్రెస్ వార్త దెలుపుచున్నది.

ఈ లేఖకు వెంటనే ప్రత్యుత్తరం కావాలనికూడా అంటెనెస్కు కోరినట్లు వార్త సూచించెను.

చైనాస్థితి ప్రమాదకరం

లండన్ 'డెయిలీమెయిల్' హెచ్చరిక

లండన్, మే 16:

చైనా సస్టయి స్థితిపై 'డెయిలీ మెయిల్' నేడు ఇలా వ్యాఖ్యానించింది. "చైనా సస్టయిస్థితి గందర గోళంగా వున్నది. చైనా సైన్యానికి కడుపునిండా తిండిలేదనీ, వ్యాధిబాధ కూడా కలదనీ వినికిడి, టాంకులు, ఫిరంగులు ఇత్యాది పెద్దరకం యుద్ధసామగ్రి చైనాకు బొత్తిగా లేదనే చెప్పవచ్చును. యుద్ధ విమానాలు చైనాకుండేవి బహు కొద్ది.

మిలిటరీ చర్యలలో ఓటమి రావడంతో చైనా అవస్థతీరలేదు. అంతకన్న ప్రమాదజనితమైన అంశము ఒకటి చైనాను బాధిస్తున్నది. దేశంలో చియాంగ్ కమ్యూనిస్టుపక్షాలు ప్రజాసముదాయాన్ని రెండుపాయలుగా చీల్చినవి. ఉత్తరచైనాలో కమ్యూనిస్టు సైన్యాలకు ఒకకంట కనిపెట్టి వుండేటందుకు 3 ఏండ్లు చాంగ్ కై షేక్ గూఢచారులను నియమించాడు.

ఇందులో ఏర్పడిన మహావిపత్కరమైన అంశం ఏమిటంటే-జపానుతో అందరు కలిసి తలపడడానికి బదులు, తమలో తామే చైనావారు శిఖపట్ల గోత్రాలలోకి దిగినారు. అంతేగాక సాంప్రదాయకంగా చైనాలో గల అసమర్థత, లంచగొండితనం ఇవన్నీ పోలేదు. పైకి చైనా ప్రభుత్వం ప్రజాసామ్యరూపంలో కనపించినా, దాని నైజం కేవలం నిరంకుశత్వమే.

మిత్రరాజ్యాల ప్రచారసంస్థ

లండన్, మే 16:

ప్రపంచంలో అన్ని మిత్రరాజ్యాలు తమ సమాచారములను అభిప్రాయాలను పరస్పరము దెలుపుకొనుటకై అంతర్జాతీయ ప్రచారసంస్థ యొకటి నియమించుటకు యీ వాళ లండనులో తీర్మానింపబడెను. ఇండియా చైనాదేశాలు కలసి 18 మిత్ర ప్రభుత్వాలు యీ తీర్మానానికి సంతకం పెట్టెను. రాయిటరు.

'చైనా అమర జ్యోతి'

లండను, మే 16:

"ఆయుధాలు యుద్ధసామగ్రి కావలసినవి చైనాసైనికులకు లేనిమాట వాస్తవమే. ఐనప్పటికీ చక్కని ముక్కలతో సైనాసారే, తేజోవంతమైన ముఖబింబములతో వారు శత్రువును ఢీకొనగలరు. ఇంతకష్టంలోనూ వారు మందహాసం చేస్తారు. చైనా అమర జ్యోతి. దానిని జయించడానికి ఎవరికీ శక్యంకాదు." అని చైనా రంగంలో పని జేసిన ఒక అమెరికన్ వైమానిక ప్రముఖుడు ప్రకటించాడు.

దండయాత్రసమయం

లండను, మే 16:

ఒక ఉన్నత జర్మనుఅధికారి యీ క్రింది ప్రకటన గావించినట్లు జర్మనుల అధీనములోనున్న ప్యారిస్ రేడియో యీవాళ దెలిపెను.

పశ్చిమాన దండయాత్రా సమయం ఆసన్నమగుచున్నదని అన్ని వివరాలు సూచిస్తున్నవి. దండయాత్రకు మిత్రసన్నాహాలు చాలావరకు పూర్తిఅయినవి. యుద్ధఫలితము యీ వేసవిలో జరుగనున్న పోరులో బహుశా తేలిపోవచ్చును. రాయిటరు

రష్యా యుద్ధం

ఎన్నతగిన మార్పేమీలేదు

మాస్కో, మే 16:

నేటిరాత్రి మాస్కో ప్రకటన యీలా దెలిపెను.

యుద్ధరంగములో ఎన్నతగిన మార్పేమీ లేదు. యుద్ధరంగమున అన్ని ప్రాంతాలలో మొత్తం 19 శత్రు విమానాలు కూల్చబడెను.

టిరాస్పాల్ వాయవ్యమున జర్మను సైన్యాలు రష్యను రక్షణ కేంద్రాలపై పలమారులు దాడి జరిపినవి. కాని సోవియటుసైన్యాలు శత్రువుకు అపారనష్టం కలిగించి ఆ దాడులను తిరుగగొట్టెను.

లండన్ రమ్మని గాంధిజీకి ఆహ్వానం

మహాత్మునికి లూయీఫిషర్ అభినందనసందేశం

బొంబయి, మే 16:

గాంధీజీని లండన్ రమ్మని ఆహ్వానం వచ్చిందని ఓరియంట్ ప్రెస్ ద్వారా తెలుస్తున్నది స్వస్థతబాగా చేకూరిన తర్వాత, బయలుదేరి వచ్చి, చర్చిల్, ఎమెరీలకు, ఆంగ్ల ప్రజలకు భారతస్వాతంత్ర్యం అని వార్తమట "గాంధిజీ నచ్చజెప్పవలెనని ఫెన్నర్ బ్రాక్వే, రెజినాల్డ్ సోరెన్సెన్, మరికొందరు లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యులు మహాత్మగాంధిగారిని ఇంగ్లండుకు ఆహ్వానించారు.

దేశంలో గల అతిక్లిష్టమైన ఆహార పరిస్థితిమూలాన గాంధిగారు తన్నివారణార్థం మహాత్ముడు ఏకదీక్షతో పనిచేయ సంకల్పించివున్న వాడైనందున, గాంధీగారి లండన్ ప్రయాణం సాధ్యం కాకపోవచ్చును.

కాని లండనకు వెళ్లే భారతప్రతినిధి మిక ప్రముఖులు బిర్లా, ఠాకూర్ దాస్ ఇత్యాదులు రాజకీయ సామరస్యానికి మార్గాన్ని సుగమం చేయగలరు.

లూయీ ఫిషర్ కోర్కె

గాంధిజీని సందర్శించే నిమిత్తం, బ్రిటన్, అమెరికాల ప్రభుత్వాలను లూయీ ఫిషర్ అనుమతిని కోరుతున్నట్లు కూడా ఓరియంట్ ప్రెస్ ద్వారా తెలుస్తున్నది. మహాత్ముని విడుదలవార్త విని ఆయనను అభినందిస్తూ, తిరిగి వేగం సంపూర్ణారోగ్యాన్ని పొందగలడని ఆశిస్తూ ఫిషర్ తంతిబొట్టీలు తెలియవచ్చింది.

యునాన్ రాష్ట్రంలో చైనాసేనల పురోగమనం

చుంకింగ్, మే 16:—బర్మాలోని స్టిల్వెల్ సేనలను కలియుటకు బయలుదేరిన చైనాసేనలు సాల్వీన్‌నది దాటిన మీదట. ఇంకా పశ్చిమమునకు పురోగమించినవి. చాలా కీలక స్థానములను చేబట్టినవి అమెరికా వైమానికదళము వీరికి బాగా తోడ్పడుచున్నది అని అధికార ప్రకటన చెబుతోంది.

శాంజాకెట్ జిల్లా వ్రాస్తున్నాడు:—

స్టిల్వెల్ సేనలచే తరుమబడుచున్న 18 వ శత్రుసేనకు సాల్వీన్, యునాన్ ప్రాంతముల చైనాసేనల పురోగమనం పెద్ద ముప్పుతెచ్చి పెట్టుచున్నది. ఆరఖాన్ ఇంఫాల్ రంగ యుద్ధాలతో. శత్రుసేనలు చాలా భాగం బర్మాలో కట్టుబడిపోయినవి. అక్కడనుంచి అవి తప్పించుకొని వచ్చుట కష్టము. చైనాసేనలు అధికముగా నున్నవి. మిట్కినా ప్రాంతానవున్న 18 వ శత్రుసేనపని అవస్థ అయిపోయినది ఉత్తరాన స్టిల్వెల్ సేనలు దక్షిణాన చింగేట్ సేనలు, తూర్పున చైనాసేనలు, ఇక శత్రువులు ఎక్కడికి తప్పించుకొనెదరు?

దక్షిణ మానాన్ రాష్ట్రంలో పీపింగ్ హాంకో రైలుమార్గంపై సిడ్వాంగ్ వుత్తరంగా 50 మైళ్లల్లోవున్న చుమాటిన్ తిరిగి చైనాసేనలవశమైందని 17 వ తేదీ అధికార ప్రకటన ఇంకా వుత్తరంగా 12 మైళ్లల్లోవున్న సూపింగ్ గూడా ఆక్రమించటంతో రైలు మార్గాన్ని రెండు చోట్ల చైనా సేనలు ఛేదించినయి లూంఘాయి తూర్పు పశ్చిమ రైలు మార్గాన, రాయాంగ్ వాయవ్యాన పైరృతిన పోరు మరింత ముమ్మరమైంది.

సాల్వీన్ నదిని దాటినసేనలు తెంగుచెంగుకు 40 మైళ్లల్లో వున్న ప్రధానమైన స్థానమైన యేమిన్ లోయను దాటినవనీ, స్టిల్వెల్ సేనల కలుసుకొనుటకు వీరు వస్తున్నారని రాయిటర్సు విలేఖరి వ్రాస్తున్నాడు.

దాచిపెట్టుట అధికలాభములు పొందుట నివారించు ఆర్డినెన్సు

DRUG PRICE CONTROL INDIA

ప్రజలకు యిందుమూలమున తెలియపరచున దేమనగా, దాచిపెట్టుట, అధిక లాభములు పొందుట నివారించు ఆర్డినెన్సు, డ్రగ్సు కంట్రోలు ఆర్డరుక్రింద ఫిర్యాదులను వెంటనే విచారించుటకున్ను, ఫిర్యాదు చేసినతరువాత సాధ్యమైనంతవరకు తక్షణమే కొనుగోలుదారుల యిబ్బందులను తీర్చుటకును, 1944 మే 1వ తేదీనుండి ప్రత్యేకముగా ముగ్గురు ఆఫీసర్లు నియమింపబడియున్నారు. వారి ఆఫీసుల అడ్రసు, పనిచేయు వేళలు దిగువ తెలుపబడినవి.

సిటీ రేషనింగు ఆఫీసు, మాంటుబోడు ఉ॥ 10 గం. మొ॥ మ॥ 1 గం. వరకు
మ॥ 3-30 గం. మొ॥ సా॥ 6 30 గం. వరకు

లాకాలేరి పోలీసుస్టేషన్, ఎస్ప్లనేడ్ ,,

101, మింటుస్ట్రీట్ (చైనాబజారు గోడ్ జంక్షనుకు ఉత్తరముపైపు 150 గజాలమూరగు) ,,

అధికముగా వార్జి చేసినప్పుడుగాని, అమ్ముటకు నిరాకరించినగాని, నకిలు బిల్లులు యిచ్చుటకు నిరాకరించినగాని, లేదా యితరత్రా చట్టమునకు వ్యతిరేకముగా నడిచినగాని, చట్టమును తప్పించుకొన్నగాని మొదలైన విషయములలో ఎవరైనా ఫిర్యాదు చేయగలసియున్నయెడల, పీలైనచో, పైన తెలిపిన యే ఆఫీసుకైనా వెళ్లి యథార్థసంగతులు రిపోర్టుచేయవచ్చును. లేదా, అట్టు వీలుకాకపోయినచో, వ్రాతిమూలకముగా రిపోర్టు పంపవచ్చును. ఇదగు ఆఫీసరు విచారణ చేయుటకొరకు ఆఫీసులో హాజరుగా లేనియెడల, ఆఫీసులో యివ్వబడు ఫారములనిండు ఫిర్యాదు వ్రాసి, ఆఫీసులో దాఖలు చేసినయెడల తరువాత స్పెషల్ ఆఫీసరుగారు విచారింతురు.

వైమండ్ అద్దరం రంగులు
మీ బుంబీపట్టణ్లో గుడ్డలు 11 రకాలు పరిశ్రమంగ లలో అద్దరం వేసుకోవచ్చును. ప్రతిచోట కొనుడు.
అన్ని పట్టణాల్లో యేజంట్లు కావాలి.
Diamond Soap Co., Bombay 4.

ఆరోగ్యమందిరము
సర్కులు మైదానము
గవర్నరుపేట - బెజవాడ.
ఈ యుద్ధము ముగిసేవరకు యిచ్చట మేము చికిత్సలయము తెరచియున్నాము. డాక్టరు ఆనంట లక్ష్మీపతి, బి.ఎ. ఎం.బి., సి.యం. భిషగ్రత్నగారు యిచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు సదుపాయములు గలవు.

టూరింగ్ టాకీసెట్టు అమ్మకము
ఇపుడు (క్లోజ్ పేట) (M. S.) లో పనిచేయుచున్న ఒక టూరింగ్ టాకీ సెట్టు పూర్తిగా 10 బి. హెచ్. పి. పెట్రల్ ఇంజను 41 యాంపి-డైనమో ఆర్. సి. ఏ. పి. జి. 86 మాడల్ మెషిన్, హై ఫిడెలిటి యాంప్లిఫయర్, కన్‌వర్టర్, స్పీకర్‌బోర్డు, రెసిస్టెన్సు, పూర్తివైరింగ్, 5 నిప్పు ఆర్పు యంత్రములు, గ్యాలరి, కుర్చీలు, యింజన్ & ఆఫీసు డేరాలు, క్యాబిన్ టికెట్ ఆఫీసు, పెట్రోమాక్సులైట్లు, బ్యాండు పనిముట్లు, శిబ్బందీల యూనిఫారము, ఆధునికమైన యినుప జంటస్థంభముల డేరా 110 × 60 అ॥లది మొదలైనవాటితో అమ్మబడును. కావలసినవారు, వచ్చి చూచుకొనవచ్చును. లేదా మాకు వ్రాసికొనవచ్చును.
JOS K. VERGESS,
Bloomfield, Trichur (C. S.)

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"వివలైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు మంతనెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- కూడుసీసాలు కాంటు పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
హోల్‌సేలు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

సిప్రా
వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును.
సుకుమారమైన చర్మమునకు గూడ హానిచేయదు
BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజెంట్లు:ఎస్. దేశాయ్ గొండర్ & కో.,
41, బందర్ వీధి, మద్రాసు.

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

మనసారేదంపేరు
ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.
బి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సరోజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచి:—7, సీతమొదలివీధి, జార్జిటౌన్, పెద్దటాకీస్ ఎదురుగ.

"లివర్‌ఫ్రెష్"
పిల్లల కడుపులో పట్టదేమి

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
1944 సం॥ మే 18 గురువారం
సూ॥ ఏకా రా 7-53 భా రా 8-19 వర్జ్యం ఉ 6-52 మొ 8-22 సు.
బ॥ ద్వాదశి మే 19 శుక్రవారం
సూ॥ ద్వా సా 5-39 రే సా 6-53 వర్జ్యం ఉ 7-37 మొ 9-7 సు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి
గురువారము

ఆంగ్లపారిశ్రామికుల 'పగటి కలలు'

"భారత ప్రజా సామాన్యపు ఆర్థికస్థితి ఏమాత్రము అభివృద్ధి పొందినా, వారు వినియోగించే సరకుల సంఖ్య అధికమవుతుంది; భారత దేశమునకు మీ యెగుమతుల విలువ తలసరి 1-కి అణా పైన హెచ్చినను, మీ దేశములో లక్షలకొలది ప్రజలకు జీవనాధారము లేర్పడి సుఖముగా జీవించగల్గుదురు. కనుక భారతీయుల ఆర్థికస్థితిని అభివృద్ధి పరచండి, వారికి బాధ్యతాయుత పరిపాలనము నొసగండి" అని భారత జాతీయోద్యమ పితామహుడు దాదాభాయి నౌరోజీ ఆంగ్లదేశమున కామన్సు సభయందు యెలుగెత్తి అర్థించి అర్థ శతాబ్దము దాటినది. స్వపరిపాలన గల ప్రతి దేశము పరిశ్రమల నెలకొల్పుకొని ప్రజల ఆర్థికస్థితి నభివృద్ధిపరచుకొనుటచే, విదేశములతో వాణిజ్యము అధికమైనదే గాని ఏమాత్రము తగ్గలేదని, నేటి శతాబ్దారంభమునుండియు, వివిధ దేశముల చరిత్రలు ఋజువుచేయుచున్నవి. అయినను, సంకుచిత దృష్టు లగు ఆంగ్ల సామ్రాజ్య నాయకులకు నౌరోజీమహాశయుని వాక్యము లేమాత్రమును నచ్చలేదు. ఏబది యేండ్ల తరువాత గూడ, భారతీయులు ఇంకను పారిశ్రామికముగను, ఆర్థికముగను వెనుకబడి, నిరంతర దారిద్ర్యమునబడి ఈదులాడుచునే యున్నారు. భారత దేశముతో బ్రిటిషు వాణిజ్యము గూడ, గుంట పూవులు పూచి, దిగజారుచు ఇంపీరియలు ప్రిఫరెన్సులవంటి బలవంతపు ఆర్థికవిధానముల నాశ్రయింపవలసి వచ్చుచున్నది.

బొంబయి వర్తకప్రముఖులు కొందరిటీవల ప్రకటించిన పారిశ్రామిక పునర్నిర్మాణమును గురించి ఆంగ్లదేశమున నిపుడు బయలుదేరుచున్న విమర్శల గాంచినచో, బ్రిటిషు వైఖరియం దింకను ఏవిధమగు మార్పును గనుపించదు. ఇది స్వలాభపరులగు భారత ధనస్వాముల ప్రణాళిక యనియు, పేదలగు ప్రజాబాహుళ్యమును నిస్సహాయులగు కార్మిక జనకోటిని ధనస్వాములనుండి రక్షింపవలసిన భారము బ్రిటిషు ప్రభుత్వముపై నున్నదనియు పిరపుడే పొలికేకల నారంభించిరి. భారత రాజకీయ దాస్యవిమోచనమును గోరుచున్న గాంధిమహాత్ముడును, ఇతర రాజకీయ నాయకులును, నిరుపయోగమని దెలిసికొని వారిని 'త్రోసి రాజు' చేయుటకు పారిశ్రామిక నాయకులు ఈ ప్రణాళికను ప్రకటించిరని గూడ వీరు ఆరోపించుచున్నారు.

బొంబయి ప్రముఖుల ప్రణాళిక ప్రకటింపబడి అయిదుమాసములైనది. ఇంత కాలముగ, నూరకొనియున్న బ్రిటిషుపత్రికలు, గాంధి మహాత్ముడు కారాగార విముక్తి నందిన ఈ సమయమున, ఆకస్మికముగ మేల్కొని ఇట్టి విమర్శల ప్రారంభించుట కాకతాళీయమని గాని అకారణమని గాని తలంచము. కాని, ఈ విమర్శలకు కారణ మేదియైనను, భారతీయుల నీ ప్రచారము భ్రమింప చేయగల దని గాని, ప్రజలకును నాయకులకును విభేదములు కల్పింపగల దని గాని తలంచుట వెర్రి.

గాంధి మహాత్ముడు గృహపరిశ్రమల పైననే సాంఘిక నిర్మాణ మాధారపడియుండవలెనని చెప్పుచున్నను, ఆధునిక ప్రపంచ చరిత్రలో భారీ పరిశ్రమల ఆవశ్యకతను త్రోసివేయువాడుగాడు. మహాత్ముడు 'దౌర్జన్యరాహిత్య' సిద్ధాంత వాదియైనను, ప్రస్తుతస్థితిలో అన్యజాతులా పద్ధతి సంగీకరింప మిచే తప్పని సరియైనపుడు, భారతదేశముగూడ సైనిక ఆయుధసంపన్నమై బలవత్తర మగు దేశముగ నుండుటవసర మను విషయమును ఎపుడును కాదనలేదు. భారీ పరిశ్రమల విషయము గూడ నట్టిదే. అందుచేతనే, సంగ్రామారంభమునకు పూర్వము, కాంగ్రెసు నాయకత్వమున ప్రారంభింపబడిన "ప్లానింగు కమిటీ" సర్వతోముఖమగు పారిశ్రామికాభివృద్ధి కవసరమగు ప్రణాళిక కొరకు కృషి సల్పినది.

నెహ్రూ పండితుడు మొదలగు జాతీయ నాయకులను అధికారవర్గ మాకస్మికముగ, కారాగార వాసమునకు గురిచేసి యుండనిచో, చాల కాలమునకు ముందే ఆ ప్రణాళికలు సిద్ధమై యుండెడివి. కాంగ్రెసు ప్లానింగు కమిటీ వారి కార్యక్రమమునకును బొంబయి వర్తకప్రముఖుల ప్రణాళికకును, విపరములలో భేదముండవచ్చును. కాని లక్ష్యము నందు మాత్రమెట్టి భేదమును లేదు. జాతీయ నాయకులీ ప్రణాళికకు విముఖులనిగాని, మహాత్ముని నాయకత్వమున ప్రజలకు విశ్వాసము తొలగుచున్నదని గాని, ఆంగ్ల సామ్రాజ్యవాదులు తలంచుచో అంతకంటె "పగటికలలుం"డవు.

ఇటలీ యుద్ధం

1-వ పేజీ తరువాయి

కొంతభాగం ఇంకను జర్మనుల వశమునందే యున్నది. 8 వ సేనయందలి సైనికులు ఈ రోడు మీదుగ పురోగమనం సాగిస్తున్నారు. ఈ సేనలు ఇంకను ఒకమైలు ముందుకు నడచినచో కాసినో నగరం భేటాయింపబడి ఉపద్రవస్థితికి తోనగును. ఈ ఉపద్రవమును తప్పించుకొనుటకై జర్మనులు పట్టుదలతో పోరాటం సాగిస్తున్నారు.

అయిదవ సేన పురోగమనానికి ఏడ్రియాటికు సముద్రమునందలి మిత్రరాజ్యాల యుద్ధనావలు పూర్తిగ తోడ్పడుచున్నవి. 14 వ తేదీన అమెరికా యుద్ధనావలు పాత్మిగూ ఇట్రి ప్రాంతములందలి శత్రు రక్షణలపై ఫిరంగిగుండ్ల వర్షము కురిపించినవి. శత్రుస్థల మందు గుండు డిపోలు రెండు తునులబడినవి. 15 వ తేదీన మరల ఈ ప్రాంతముపై విరివిగ ఫిరంగులు కాల్చబడెను.

భారతసేనల పరాక్రమ

అతిక్లిష్టమగు పరిస్థితులలో యుద్ధ తీవ్రతను గాని వాతావరణ వైపరీత్యములను గాని సరకుచేయక పాటిలేని ధైర్యసాహసములతో కాసినో ప్రాంతాన ఫ్రెంచరి మార్చ్‌సెలలలో పోరాటం సాగించి విజయ సంపాదనకు తోడ్పడిన భారతసైనికులను ప్రశంసిస్తూ నెవ సేన సేనాని జెనరలు క్లార్కు గారొక ప్రకటన గావించిరి.

తిరిలోయిలోని హిట్లరు రక్షణశ్రేణిని 6 మైళ్ల దూరములోవున్న పిగ్నటాలో నగరం నిన్నరాత్రి భారతసైనికుల వశమైనది. భారతసైనికులు నగరములోనికి ప్రవేశించి అందు మిగతయున్న శత్రుసైనికులను ఖైదీలుగ పట్టుకొనుచున్నారు.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

బర్మారంగంలో జరిగిన యుద్ధాల్నిటిలో కొహిమాలో జరిగిన రక్తపాతం ఎక్కడా జరగలేదు. ఎక్కడ చూచిన శత్రుకళేబరాలే. ఎందరానికి తరంగాదు. తరువాత "బంకర్లు" నిర్మించుకొని శత్రువు పోరాడి పోచ్చాడు. కూటికిలేక మాడిపోయాడు. గదిలో పెట్టికొట్టినపిల్లి ఎదురు తిరిగినమాదిరి వర్తించాడు.

నాగా గ్రామంలోనూ, మణిపూరు రోడ్డుకు తూర్పున ధనాగారపుకొండపైన పూర్తిగా శత్రుసంహారం జరగవలసివుంది. అది చాలా సులభమైన పని వూళ్లోచాలా భాగం ఎప్పుడో మన వశమైంది. గ్రామానికి దక్షిణ పొలిమేరలలోనూ, ఒక పెద్ద గట్టిమీద శత్రువు కూర్చున్నాడు. దాని పరిసరాల్లో వున్న ధాన్యాగారపు కొండను నాడి బలమైన స్థానంగా చేసుకున్నాడు. అది గూడా పూర్తిగా నిష్కంటకంచేసి ఇహ ఇంఫాల్ ముఖంగా శత్రుసంహారానికి మనం బయలుదేరవలసి వుంది. తరువాత శత్రుబలస్థావరం కొహిమా దక్షిణాన 20 మైళ్లల్లో వున్న మాన్ సాంగ్ కొండ. కొహిమానుంచి శత్రువు కదలిపోయినా మనసేనలు ముందుకు రాకుండా మాన్ కొండదగ్గరా కొహిమా వాయవ్యదిశనూ గూడా శత్రురక్షణ శ్రేణులు నిలచివున్నవి.

కొహిమాకొండకై యుద్ధం ఏప్రిల్ 4 వ తేదీన ప్రారంభమైంది. మనసేన అక్కడ 3500 వుంది. 1500 మందిమటుకే ప్రథమశ్రేణిలో వుంచితిమి. సంఖ్యాధిక్యతవల్ల మనసేనల నోడించి రెండు కొండలను ఆరవతేదీనాటికి శత్రువు పట్టుకున్నాడు. ఈసరికి మనకు సహాయం వచ్చింది. బ్రిటిషుదళముచేరి రక్షణను తీర్చింది. మర్నాడు కొహిమా వుత్తరాన రెండుమైళ్ల దూరాన దిమాపూరు రస్తా భేదించబడింది. నిస్తంత్రీవార్త లాగిపోయినవి. పూర్తిగ మనసేనలు వంటిగా నిలచిపోయినవి. ఈలోపున బజారుప్రాంతమును శత్రువులు పటుకొనిరి. గారిజన్ కొండపద్ద ప్రబల శత్రుదాడులను 13 రోజులు మనసేనలు నిరోధించినవి శత్రువు మరఫిరంగులు కాలుస్తూన్నా లెక్కజేయక మిత్రవిమానాలు క్రిందుగా వచ్చి మనసేనలకు సప్లయిలు చేరవేయుచుండెన. 13 రోజులు విరామంలేకుండా, స్నానమెరుగక, గుక్కెడునీళ్లతో దప్పిక చంపుకుంటూ, కొద్ది తిండితో పొట్టనింపుకుంటూ, గడ్డమైనాగీసుకోకుండా, రోజుకు ఎప్పుడో రెండుగంటలుమటుకు ఒక్కకునుకు తీస్తూ—నిద్రేమిటి—యుంగార్లమీద కునుకుపోతూ కాలక్షేపం జేశారు.

అధికార ప్రకటన 02 261 1944

కొహిమాప్రాంతంలో 15 వ తేదీన మనటాంకు దళం కమిషనరు బంగాళావద్ద బయలుదేరి కొహిమా రోడ్డు జంక్షను వద్ద శత్రు అడ్డంకిని తొలగించినయి. అక్కడనుంచి ఉత్తరానవున్న ధనాగారపు కొండను చేరినయి పశ్చిమాన్నుంచి వచ్చిన ఒక మిత్రసేన వీరిని కలిసింది. 15 శత్రుబంకర్లను నాశనంచేసి 150 మందిని మనటాంకు దళం మట్టుపెట్టింది. శత్రుస్థావరాల్లో నాశనమైన వారికి తోడు కొహిమారంగంలో మూడువేలమంది శత్రువులు మరణించారు.

మిత్రసేనల సాహసం

14 వ సేన పరిశీలకుడు ఇల్లా వ్రాస్తున్నాడు: ఒక పంజాబీసేన రెండురోజులు, ఎండనక, వాననక, మంచనక, చలనక, ఎండకు ఎండి, వానకు తడిసి మంచి ధైర్యంతో ఏకబిగిని 4½ గంటలు భీకరంగా పోరాడి. ఐ. ఎస్. కొండను పట్టుకొన్నవి. మన కమాండింగ్ ఆఫీసరుకు రెండుచేతులు పనికిరాకుండా పోయినా జయప్రదంగా సంరంభాన్ని నడిపించాడు. అదే సమయంలో బ్రిటిషుసేనలు బయలుదేరి ఎస్. ఎస్. డి. కొండను, జెయిలు కొండను ఆక్రమించినవి. ఈ దెబ్బతో ఇక్కడ శత్రుసంహారం పూర్తిఅయినది.

గుండుదెబ్బలకు సంతతము గురిఅవుతూన్న కొండపైన నిలచిన శత్రుసైనికులు చావటానికే వుండిపోయారన్నమాట. వారి బంకర్లే వారి శ్మశానభూములైనవి. పెట్లు మోడులైనవి. కొహిమా కొండ అంతయు ఒక పెద్ద రుద్రభూమివలె కాన్పించుచున్నది. తమ స్థావరాలలోనే మృత్యుగహ్వారమునబడ్డ శత్రుకళేబరములకు అంత్యక్రియలు జరుపుచున్నాము.

ఇంతలో టాంకులు చేరవలసివచ్చింది. ఇండో-బర్మా సరిహద్దులో జరిగిన ఇతర యుద్ధాలతో దీనికి పోలిక లేనేలేదు. ఎత్తుపై ఎత్తులు వేశాం ఒక్కరంగానికి కట్టువడి నిలచిపోయిన యుద్ధం ఇది ఒక్కటే. కీలకమైన లాంఛనములు శత్రువు తగవు. పారతో నాల్గు పొరలు మట్టి తీసి పూడ్చిపెట్టినమే. పాతాళగృహములలో నిలచిన శత్రువులకు ఇక శాశ్వత పాతాళలోకవాసమే ప్రాప్తియున్నది. అటుల ఎందరు శత్రువులు మృతులైరో కాలపురుషునకు గూడా తెలియబోదు. 75 మి. మి. ఫిరంగి ఒకటియు, 70 మి. మి. ఫిరంగులు మూడును మనకు దక్కినవి.

గాంధి-మ్రక్రీకిలేఖలు

ప్యారీలాల్ వివరణ

బొంబాయి, మే 16:

గాంధి-మ్రక్రీ ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి మహాత్ముని కార్యదర్శి ప్యారీలాల్ ఇలా ప్రకటిస్తున్నాడు:—

అల్లాలా మ్రక్రీకి గాంధీజీ పంపిన తంతి అని ఒక వార్త పత్రికలలో చూచాను. స్వయంగా ఎవరికీ సందేశాలు పంపేస్థితిలో ఆయన లేరు. అందుచేత ఆయనపక్షాన నేను మ్రక్రీకిగారికి ప్రత్యుత్తర మిచ్చాను. మ్రక్రీకిగారి రిచ్చిన తంతి పాఠం ఇది: లాహోర్. మీ విడుదలకు చాలా ఆనందిస్తున్నాను. తిరిగి త్వరలో స్వస్థతచేకూరవలెనని ప్రార్థిస్తున్నాను. తమరు గతవర్షం జిన్నాగారి ఆహ్వానాన్ని పురస్కరించుకుని, తముతో సంప్రదింపుకై చేదీ నర్సయిందుకోవలసిందని జిన్నాగారిని కోరుతున్నాను. అవసరమైతే వారివంట నేను వస్తాను. తంతిమూలంగా తమ దేహస్థితిని తెలియజేసేది. సంప్రదింపు సమయంకూడా ఎరిగించేది.

నేను మహాత్ముని పక్షాన మ్రక్రీకిగారికి ఇచ్చిన తంతి ప్రత్యుత్తరం: పూనా-మారు గాంధీజీకి పంపిన తంతి అందింది. అందుకై వారి వందనాలను అందుకోండి. క్లిష్ట సమస్యచర్చకు తాళగలిగినంత స్వస్థత వారికి లేదు. జిన్నాగారికి గతవర్షం పంపిన ఆహ్వానం నేటికీ భావంగానే వున్నది. ప్యారీలాల్.

యుద్ధానంతరం పసిఫిక్ రాజ్యాల సభ

వాషింగటను, మే 16:

యుద్ధానంతరం పసిఫికు రాజ్యాల నాయకుల సభను సమావేశపరచవలెనని ఆస్ట్రేలియా, న్యూజిలాండు ప్రధానులు చెప్పినారన్న వార్తను తను వినలేదని ప్రెసిడెంటు రూజువెల్టు ప్రకటించాడు.

తిరిగి చూచుటకుగాని తెప్పర్లుటకు సావకాశము లేకుండా రెండురోజులు అదే పనిగా వానిని దట్టించితిమి. సైనికులు లేని చోట గుండ్లను వదులుచున్నారు. జెయిలు కొండ అంతయు దాదాపు మిత్రవశమే అయినను, శత్రు అగ్నిజ్వాలలు భీకరముగ వచ్చుచున్నవి. ఈ రోజున శత్రుస్థావరముల నాశనకార్యములో పదాతిదళముతో సహా టాంకుదళము కొంత స్థైనది. శత్రు ఫిరంగు లీదాడు చాలానేపు పనిచేయుచున్నవి. కొహిమా దక్షిణకొన నుంచి గుండ్లను గుప్పించుచున్నవి. కమిషనరు బంగాళాప్రాంతములం దున్న 50 మంది శత్రుసైనికులు పలాయన మంత్రమును పఠించిరి.

ఇంఫాల్ రంగం

ఇంఫాల్ వుత్తరాన కంగ్లాతోంది పరిసరాల్లో మన శత్రుసంహార కార్యం సాగుతోందని అధికార ప్రకటన తెలుపుతోంది. షెనామ్ ప్రాంతాన 13 వ తేదీన శత్రు ఫిరంగిదళం, పదాతిదళం బాగా పని చేసింది. టాముకు పోయే పెద్దరస్తాపై ఇంఫాల్‌కు 37 మైళ్లల్లో వున్న గుట్టల్లో రెండు మన స్థావరాలను రెంటిని శత్రువు వశపరచుకున్నాడు. కాని తరువాత మనం ఫిరంగులర్జం కురిపించాం. చాలమంది శత్రువులు మరణించారు. శత్రుశేషాన్ని హతమారుస్తున్నాం. షెనామ్ వుత్తరాన సాంద్రారణ్యాలలోనూ, పాలెల్ తూర్పుననూ గస్తీసేనలు తలపడుచున్నవి.

బిషణ్‌పూర్ రంగం

బిషణ్‌పూర్ రంగంలో పోట్సంబం గ్రామం నాలావరకు మనచేతుల్లోకి వచ్చింది. ఈ ప్రాంతాలనే ఆగ్నేయాన శత్రుబలస్థావరాలు అధికంగానేవున్నాయి మనచేతిక్రిన స్థానాలను బలపరచుకుంటున్నాము. ఇక్కడ శత్రు నష్టాలు ఇప్పటికి 70.

ఆరఖాన్ రంగం

కలడాన్ లోయలో డాలెట్కి పశ్చిమాన మరియొక శత్రుదాడిని తిరుగగొట్టితిమని అధికార ప్రకటన తెలుపుతోంది. కలపడిన్ శ్రేణుల వద్ద మనసేనలు శత్రువుకు మంచి గుణపాఠం చెప్పినవి. మన పశ్చిమాఫ్రికాసేనలు ఇక్కడికి వచ్చి నప్పటినుండియు, శత్రువునకు కంటకమైపోయినది. మనసేనల హతమార్చ వచ్చి వారే మన వుచ్చులో పడికి. కలడాన్ నదిని దాట నుంకించుచున్న మరొక శత్రు సేనను హతమార్చితిమి. కిట్టాపద్దపగోడా కొండవద్ద వేలకొద్ది శత్రువులు కాలికి బుద్ధిచెప్పిన విధము ఆశ్చర్యమును గొలుపును. ఆహారపదార్థములు, రేడియో సెట్లు, తాలువలు, ఆయుధ ద్రవ్యములు, ప్రక్కచుట్టలు అనేకము వదలిపోయిరి.

మోగాంగు రంగం

మూల్కాంగు ప్రాంతాన చైనాసేనలు దక్షిణ ముఖముగా పోవుచున్నవి. మాన్సం ప్రాంతములో ఫిరంగియుద్ధము జరుగుచున్నది. వాజా అన్నియమున 100 శత్రువులను చాటుగపోయి హతమార్చినవి. చైనా అమెరికాసేనలున్న ఒక సమానాశ్రయంపై శత్రుబాంబర్లు, ఫైటర్లు వచ్చి కొద్ది నష్టమును కలిగించినవి. వరాంగులో శత్రు బల సంహరణకు చైనాసేనలు గమనిస్తున్నవి.

బెంగాల్ క్షామము

ప్రభుత్వం వారు విచారణ సంఘమును నియమించెదరు

న్యూఢిల్లీ, మే 16:

గత సంవత్సరము స్టేట్ కౌన్సిలువారు గావించిన తీర్మానానుసారము ఇండియా ప్రభుత్వమువారు బెంగాలు క్షామమును గూర్చి విచారించుటకు ఒక కమిషను నియమింప చర్యలు గైకొనుచున్నారని తెలియు చున్నది. పార్కరుగారు ప్రతిపాదించినట్లేయు, ప్రభుత్వమువారు అంగీకరించి యుండినట్టియు సదరు తీర్మానములో ఈ క్రిందివిధముగా కోరబడెను: యుక్తమైన సమయమున భారతదేశమునందలి ఆహారపుకొరతకుసంబంధించినసమస్యనంతటిని ముఖ్యముగా బెంగాలు సమస్యను పరిశీలించుటకు విచారణ జరుగవలను. రాయల్ కమిషనువంటి ఒక సంస్థ ఈ విచారణ జరుపవలెను. భారత రాజకీయములలో పాల్గొనువారెవ్వరును దానిలోనుండరాదు. ప్రస్తుతము దేశములో నేర్పడిన ఆహారపుకొరత విషయమై సంఘమువారు సమగ్ర పరిశీలన గావింపవలెను. ముందిటి తొమ్ము కలుగకుండ చేయుటకు సలహా నొసంగవలెను." అ. ప్రె.

లండన్ ప్రయాణం కేవలం ఊహాగానం

గాంధీజీ కార్యదర్శి ప్రకటన

బొంబాయి, మే 16:

ఇదివరకటి వైద్య ప్రకటనమూలంగా గాంధీజీకి రక్తవిరోచనాలు అవుతున్నపని అపార్థం జేసుకోరాదని ప్యారీలాల్, గాంధీజీ కార్యదర్శి, ప్రకటిస్తున్నాడు.

గాంధీజీ ప్రస్తుత ఆరోగ్య స్థితిని డాక్టర్ బి. సి. రాయ్‌గారికి తెలియజేసి వారి సలహాను ఇక్కడ డాక్టర్లు పొందినట్లు తెలుస్తున్నది.

ఆహారపరిస్థితిని చక్కబరచేటందుకు నిర్ణీతకార్యక్రమ మేమీ గాంధీజీకి ఇంతవరకూ లేదని, వారి లండన్ ప్రయాణం మాట అదంతా కేవలం ఊహాగానమనీ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి ప్యారీలాల్ సూచించాడు.

కాంగ్రెస్ సంఘంపై నిషేధము

తొలగించవలసినదని ప్రభుత్వమునకు గోపాలరెడ్డినలహా

బెజవాడ, మే 17:

గాంధిమహాత్ముని విడుదల విషయమై మాజీ కాంగ్రెస్ మంత్రియగు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

గాంధిగారిని విడుదల చేసినందులకు మనము ఆనంద భరితులు మగుచున్నాము. ప్రభుత్వమువారు అ. భా. కా. సంఘముపై గల నిషేధమును తొలగించి, చెలువలనున్న కాంగ్రెస్ వాదుల సమావేశమున కవకాశ మొసంగుట సమంజసము. ఇందు తోబాటు కాంగ్రెస్ వారుల నందరిని విడుదల చేయవలెను. ప్రభుత్వంవారు ఉదారభావంతో ప్రవర్తించినయెడల ఆధికరమగు ఫలితములు సమకూరును.

చర్చిభవనముల విధ్వంసం

శత్రువిమానదాడి ఫలితం

లండను, మే 16:

ఇంగ్లండులో ఉత్తర ఐర్లాండులో కలిసి 14000 చర్చి భవనాలు శత్రువిమానాల దాడుల మూలాన ధ్వంసమైనవనీ చారిత్రక ప్రాముఖ్యంగల వాటినితప్ప, మిగతవాటిని రిపేర్ చేయడం లేదనీ తెలుస్తున్నది.

రాత్రి ఇంగ్లండు దక్షిణ కోస్తాలో దాడి జరిగింది. రెండు తావులలో బాంబులు పడినవి.

డీవెలరా విరోధవర్గాలన్నిటి ఐక్యం

డబ్లిన్, మే 16:

ఫైన్‌గేల్ పార్టీ, ఐక్యసంఘ పార్టీ, లేబర్ పార్టీ మూడూ ఏకమై డీవలరా పార్టీకి ఎన్నికలలో పెజారిటీ రాకుండా చూడుటలేనని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వార్త. దేశరక్షణకై సైన్యాన్ని సిద్ధంగా సమీకరణచేస్తున్న సమయంలో ఏ పక్ష ప్రభుత్వమే మంచిదనీ డీవలరా ప్రచారం చేస్తున్నాడు. అన్నిపక్షములు కలిసి స్వార్థరహితంగా ప్రభుత్వాన్ని నడిపించుటమే ప్రస్తుతం త్రికరణశుద్ధిగా ఉండగలదని డీవలరా ఎనిటిపార్టీ నాయకుడు అనుకూలికాహి ప్రకటిస్తున్నాడు. వివిధ పక్ష ప్రభుత్వాలు ఎక్కడా జయప్రదంగా నెగ్గలేదనీ, పర్యవసానం ఆయోగ్యమగు రణక్షేత్రం కాదనీ డీవలరా వాదం.

పాకీవారి సమ్మె బెదరింపు

మదరాసు కార్పొరేషన్ కమిషనర్ ప్రకటన

చెన్నపట్నం, మే 17:

పాకీవారి కందరికి జీతాలు, వారడిగిన ప్రకారం ఇస్తే, పన్నులభారం ప్రజలపై అధికమవుతుందని కార్పొరేషన్ అందుకంగీకరించలేదు; ప్రజల కార్పొరేషన్ అధికారులతో సహకారంచేసి, చెత్తచెదారం వీధులలో ఇష్టం వచ్చినట్లు వేయక కార్పొరేషను లారీలో పడవేయవలెనని మదరాసు కార్పొరేషను కమిషనరు ప్రకటిస్తున్నాడు. తము కోర్కెలను తీర్చక పోతే అమితంగా ఒత్తిడి చేయవలెనని పనివారు పట్టుపట్టి వున్నారనీ, కాని న్యాయం లేనివారి కోర్కెలను కార్పొరేషను అంగీకరించదని కమిషనరు ప్రకటిస్తున్నాడు.

18 గురు డెటినియ్యుల విడుదల

శ్రీయుతులు ఎన్. వంకట్రామానాయుడు, ఆరవీటి నర్సయ్య చెట్టి, నక్కల చంద్రయ్య, వి. నరసింహస్వాము, వి. జ. సుబ్రహ్మణ్యం, ఎం. ఎస్. అబ్దుల్ సత్తార్ మున్నగు 18 గురు డెటినియ్యులు మే 12 వ తేదీ తరువాత విడుదల అనులను మద్రాసు ప్రభుత్వంవారు వుత్తర్వులు గావించారు.

శ్రీ కొడాలి ఆంజనేయులుగారు

శ్రీ కొడాలి ఆంజనేయులుగారి పెరోలుగడువు నేటితో ముగిసినందున నేడు తంజావూరు జెయిలుకు వెళ్లుదున్నారు.

కీ॥ శే॥ వి. ఎస్. రామస్వామి శాస్త్రి

స్పెషల్ ప్రెస్ అధ్వయిజరు వి. ఎస్. రామస్వామి శాస్త్రిగారి మృతికి మద్రాసు గవర్నరుగారు తమ సంతాపమును తెలుపుచున్నారు.

నిడుబ్రోలు

నిడుబ్రోలు, మే 14:

మే 1 వ తేదీన అమలులోనికి వచ్చిన మద్రాసు బట్టలవర్తకుల కంట్రోలు ఆర్డరును అనుసరించి, చేనేతవస్త్రములందు మాత్రమే వ్యాపారముచేయువారు కూడా లైసెన్సును పొందవలసియున్నదనియు, అందుకు ఫీజుమాత్రము ఏమియు చెల్లించనవసరము లేదనియు, చేనేతపారిశ్రామికుడు తానుగాని, తన కుటుంబములోని సభ్యులుగాని తయారుచేసిన వస్త్రములమ్ముకొనుటకు, యీ ఆర్డరు విధుల ననుసరించి లైసెన్సు పొందనవసరములేదనియు, చెన్నరాష్ట్రి చేనేత పారిశ్రామికుల సంఘప్రధాన కార్యదర్శిగారైన, శ్రీ ప్రగడ కోటయ్యగారు తెలియపర్చుచున్నారు.

సామ్రాజ్య ప్రధానులసభముగింపు

లండన్, మే 16:

సామ్రాజ్య ప్రధానుల సభ యీరోజున ముగిసెను. కడపటిరోజు సభచర్చలు ప్రధాని అధ్యక్షతను జరిగెను. సమావేశములో జరిగిన చర్చలు నిర్ణయాలు గూర్చి తరువాత ఒక ప్రకటన గావింపబడును. (రాయిటరు)

యుద్ధానంతరం భారత సైనికుల జీవనోపాధి

లండన్, మే 16:

యుద్ధానంతరం భారతదేశమున సైనికులకు ఏవిధముగా జీవనోపాధి కలుగజేయబడుననే విషయమై ఇండియా ప్రభుత్వపు ఉద్దేశ్యమును యీదినం సర్ ఫిరోజ్‌ఖాన్ నూనుగారు ఈస్టు ఇండియా సంఘసభలో తన ప్రసంగమున వెల్లడి చేశారు. రాయిటరు.

కామన్సుసభ

లండన్, మే 16:—

రాబోవువారమున కామన్సు సభలో జరుగనున్న విదేశ్యవ్యవహారాల చర్చలో ప్రధాని చర్చిలు గారును, విదేశాంగ మంత్రి ఈడెనుగారును తమ అభిప్రాయాలను వెల్లడి చేస్తారు. సామ్రాజ్య దేశాలకు సంబంధించు అతి ముఖ్య సమస్యలపై అభిప్రాయాలు యీ చర్చలో తెలుపబడును. రాయిటరు

ధనాగారపు కొండ ఆక్

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్, రాజమండ్రి.

పిఠాపురం యువరాజుగారి బంగాళాపు ఆవరణలోనున్న ట్రంకురోడ్డుమీద 1944 జూన్ 9 మొదలు అక్టోబరు దాకా పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సును వెంటనే బుకింగు చేసికొనండు. వివరములకు :—

ఎన్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు,
నేషనల్ యిండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

గుమాస్తా ఉద్యోగముల ఖాళీలు

న్యూఢిల్లీ, G H Q (1) యింజనీర్ యిన్‌చీఫ్ ఆఫీసులో దిగువ తెలిపిన స్థానములమీద తాత్కాలికపు ఉద్యోగములకు నరఖాస్తులు కోరబడుచున్నవి.

గుమాస్తాలు.	జీతములు. కనీసము.	గరిష్టము.
అప్పర్ డివిజన్	రు. 90/-	రు. 300/-
లోయర్ డివిజన్	రు. 45/-	రు. 100/-
టైపిస్టు	రు. 45/-	రు. 100/-

పైన తెలిపినట్లు యింక్రిమెంట్లు కలిగినవికావు. ఉద్యోగములకు పింగ్రము లేదు. వ్యక్తుల జీతములు, పైన తెలిపిన ప్రమాణములో మొట్టమొదట యోగ్యతలనుబట్టి నిర్ణయింపబడి, తెలివితేటలుబట్టి అప్పుడప్పుడు నూయమందును.

ఆనకాంపబడిన అభ్యర్థులు న్యూఢిల్లీ యింజనీర్ యిన్‌చీఫ్ G. H. Q. (1) ఆఫీసులో చేరవలెను.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలోవ్రాసి, యోగ్యతాపత్రములతో దిగువ అడ్రసుకు పంపుకొనవలెను.

S. O. R. E II (LIAISON) Madras.
Parry's Old Buildings,
First Line Beach, Madras

1944 మే 30 వ తేదీకి ముందుగా దరఖాస్తులు పంపుకొనవలెను.

పంపిన దరఖాస్తులలో అభ్యర్థులను సెలెక్టుచేసి, వారు ఫలానా తేదీన మద్రాసులో స్వయముగా వచ్చి చూచుటకు వారికి తెలియజేయబడును.

తాను దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు తెలియపరచుచు అభ్యర్థి తన దరఖాస్తులో దిగువ వివరములు ఉదహరించవలెను.

(a) పేరు, అడ్రసు.
(b) వయస్సు.
(c) విద్యా తదితర యోగ్యతలు.
(d) లోగడ అనుభవం.
(e) ప్రస్తుత ఉద్యోగము. గవర్నమెంటులోగాని, యెసెన్షియల్ సర్వీసులలోగాని యిదివరకే పనిచేయుచున్న యెడల, పైన తెలిపిన ఉద్యోగములో చేరుటకు అనుమతి యొసంగుచు ప్రస్తుతపు యజమాని వ్రాసి యిచ్చిన ఒరిజనల్ ఉత్తరము పంపవలెను.

నిముషమునకు 35 మాటలు అంతకుపైనస్పీడు గల టైపిస్టులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

ఉద్యోగములో చేర్చుకున్న తరువాత మద్రాసునుండి ఢిల్లీకి అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులు యివ్వబడవు.

రమ్మనమని వ్రాతపూర్వకముగా పిలిచిన అభ్యర్థులు మాత్రమే వచ్చి స్వయముగా సందర్శింపవలెను.

C. C. R Reynolds
Major, I. E.
S. O. R. E. (LIAISON), Madras.

